వేడిగాలులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి

ప్రజాశక్తి - పాలకొల్లు

ఈ సీజన్‌లో అత్యధిక ఉష్ణోగ్రత ఆదివారం నమోదైంది. పాలకొల్లు పట్టణంలో రోహిణి కార్తె ప్రభావం 39 డిగ్రీలు ఈనెల 1న నమోదైంది. ఆదివారం శెలవు దినం కావడంతో పలు వేడుకలు పెట్టుకున్నారు. అయితే మండుటెండలో వేడిగాల్పులకు భయపడి తప్పని పరిస్థితుల్లో మాత్రమే గడపదాటారు. ఉష్ణోగ్రత పెరగడంతో పాటు వేడిగాలులు బలంగా వీసాయి. దీంతో మహిళలు, చిన్నారులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు.

నిర్మానుష్యంగా ఉన్న రహదారి

ఖరీఫ్‌కు వేళాయే..!

గోదావరి నుంచి డెల్టా పంట కాలువలకు సాగునీరు విడుదల

విజ్జేశ్వరం వద్ద నీరు విడుదల చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు

రెండు జిల్లాల్లో దాదాపు మూడు లక్షల ఎకరాలకుపైగా సాగు

మెట్ట ప్రాంతంలో ప్రారంభమైన నారుమడుల హడావుడీ

రుతుపవనాల రాకతో సాగుకు అనుకూల వాతావరణం

కౌలురైతుకు ఖరీఫ్ రుణాలు అందేనా?

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఖరీఫ్ సాగుకు సమయం ఆసన్నమైంది. డెల్టాలోని పంట కాలువలకు ఆదివారం జల వనరుల శాఖ అధికారులు సాగునీరు విడుదల చేశారు. విజ్జేశ్వరం వద్ద ఇరిగేషన్ హెడ్‌వర్క్స్ ఎస్ఇ స్వామి, ఇఇ సుబ్రహ్మణ్యేశ్వరరావు, సాగునీటి సంఘం కమిటీ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మురళీకృష్ణంరాజు రైతు ప్రతినిధుల ఆధ్వర్యంలో అధికారులు పూజలు నిర్వహించి ఉదయం 9.30 గంటలకు సాగునీరు విడుదల చేయడం జరిగింది. పలుచోట్ల కాలువల ఆధునికీకరణ పనులు జరుగుతుండడంతో ప్రస్తుతం 500 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేసినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఇప్పటికే రుతుపవనాల రాకతో వర్షాలు కురుస్తుండడంతో వాతావరణం చల్లబడింది. పంట కాలువలకు సాగునీరు విడుదల చేయడంతో ఖరీఫ్ సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. ఖరీఫ్‌లో ఏలూరు జిల్లాలో రెండు లక్షల ఎకరాలు, పశ్చిమలో 2.10 లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేపట్టనున్నారు. డెల్టా పంట కాలువల కింద దాదాపు రూ.మూడు లక్షల ఎకరాల్లో సాగు సాగనుండగా, మిగిలిన ఆయుకట్టు మెట్ట ప్రాంతంలో చెరువులు, బోర్ల కింద సాగనుంది. ఇప్పటికే మెట్ట ప్రాంతంలో రైతులు నారుమడులు వేసేందుకు పనులు ప్రారంభించారు. పంట కాలువలకు సాగునీరు విడుదలతో డెల్టాలోనూ నారుమడులు వేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. తక్కువ స్థాయిలో సాగునీరు విడుదల కావడంతో శివారు పొలాలకు నీరు చేరే సరికి ఆలస్యమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. దీంతో నారుమడులు త్వరితగతిన పూర్తవుతాయా, లేక ఆలస్యమవుతాయా అన్న సందిగ్ధత నెలకొంది. ప్రస్తుతం జరుగుతున్న డెల్టా ఆధునికీరణ పనులు పూర్తికావడానికి వారం, పది రోజులుపైగా పట్టనుంది. తెలుస్తోంది. అప్పటివరకూ సాగునీరు కిందకు వెళ్లేందుకు తీవ్ర ఆటంకం ఏర్పడనుంది.

విజ్జేశ్వరం వద్ద సాగునీరు విడుదల చేసిన అధికారులు

ముందస్తు సాగుకు అనుకూల వాతావరణం

ఖరీఫ్‌లో ముందస్తుగా సాగు ప్రారంభిస్తే రైతులకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని 2014-19లో టిడిపి ప్రభుత్వం పెద్దఎత్తున ప్రచారం చేసింది. ఖరీఫ్‌లో ముందస్తు సాగు ప్రారంభిస్తే మూడో పంటగా వేసవిలో అపరాల పంటలు వేసుకోవచ్చని రైతులకు అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహించిన పరిస్థితి నెలకొంది. అప్పట్లో జూన్ ఒకటిన పంట కాలువలకు సాగునీరు విడుదల చేసినా వేసవి ఎండలు తీవ్రత దృష్ట్యా రైతులు సాగుకు ముందుకు రాని పరిస్థితి ఉండేది. ఈ ఏడాది రుతుపవనాలు ముందుగానే రాష్ట్రంలో ప్రవేశించాయి. దాదాపు పది రోజులుగా జిల్లా వ్యాప్తంగా వర్షాలు పడుతూనే ఉన్నాయి. వాతావరణం సాగుకు అనుకూలంగా ఉంది. దీంతో రైతులు వెంటనే ఖరీఫ్ సాగు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్న పరిస్థితి. సాగునీరు వేగంగా కిందకు పారితే రైతులు త్వరితగతిన నారుమడులు వేసే అవకాశం ఉంది. అధికారులు సరైన ప్రణాళికతో ముందుకు సాగితే ఖరీఫ్ సాగు ముందుగానే ప్రారంభం కానుంది. దీంతో పంటకోతల సమయంలో వచ్చే తుపాన్లు, వరదల నుంచి పంటను కాపాడుకోవచ్చు. రబీ సాగు సైతం ముందుగా ప్రారంభమయ్యే పరిస్థితి ఉంటుంది. దీంతో వేసవిలో మూడో పంటగా అపరాల సాగును రైతులు చేపట్టే అవకాశం ఉండనుంది. అనుకున్న ప్రకారం జూన్ ఒకటో తేదీన కాలువలకు సాగునీరు విడుదల చేశారు. నారుమడులు సైతం త్వరతగతిన వేసేలా రైతులకు అవగాహన కల్పిస్తే అన్నదాతకు మేలు జరుగుతుందని చెప్పొచ్చు.

కౌలురైతులకు రుణాలిస్తారా..

ఖరీఫ్' సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నా ఇప్పటికీ కౌలురైతులకు సంబంధించిన కౌలుకార్డుల జారీ ప్రక్రియ పూర్తికాలేదు. అరకొరగానే కౌలుకార్డుల జారీ సాగింది. ఖరీఫ్ పంట సాగు చేయాలంటే కౌలు రైతులకు పెట్టుబడులు అవసరం. కౌలు కార్డులు జారీ చేసి బ్యాంకు రుణాలు అందిస్తే కౌలు రైతులకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం కౌలు రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటే రెండు జిల్లాలో మూడు లక్షల మంది కౌలు రైతులకు మేలు జరగనుంది.

లబ్ధిదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్న మంత్రులు

సేవా భావంతో డీలర్లు రేషన్ పంపిణీ చేయాలి

భగ్గేశ్వరంలో రేషన్ దుకాణం ప్రారంభించిన కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి రామానాయుడు

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

రాష్ట్రంలో ఇక నుంచి రేషన్ దుకాణాల వద్ద పంపిణీ చేసే రేషన్ సరుకులు సేవాభావంతో డీలర్లు అందజేయాలని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు మండలం భగ్గేశ్వరం గ్రామంలో రేషన్ దుకాణాన్ని మంత్రులు ఆదివారం ప్రారంభించారు. నియోజకవర్గంలో బియ్యంతో పాటు మహిళలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రేషన్ పంపిణీలో గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు, అవినీతికి తావులేకుండా కూటమి ప్రభుత్వంలో పారదర్శకంగా అమలవుతోందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఇక నుంచి రేషన్ దుకాణాల్లోనే నిత్యవసర సరుకులు అందేలా వెసులుబాటు తీసుకొచ్చామన్నారు. జగన్ ప్రభుత్వంలో వ్యాను ద్వారా ఇంటి వద్దకే సరుకులు పంపిణీ విధానం అమలకు నోచుకోలేదన్నారు. వ్యాను ఒక సెంటర్లో నిలిపి అక్కడే అందరికీ పంపిణీ జరిగేదని, రాకపోతే ఎగ్గొట్టేవారని తెలిపారు. సరుకులు తీసుకోవాలంటే పనులు మానుకొని వ్యాను ఎప్పుడు వస్తుందోనని ఎదురు చూడాల్సి వచ్చేదని, ఇక ఆ బాధలు ఉండవని తెలిపారు. చంద్రబాబు పేదలు మధ్యతరగతి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండకూడదని రేషన్ దుకాణాల్లోనే సరుకులు పంపిణీకి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ విధానంతో రేషన్ అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని చెప్పారు. నేటి నుంచి రేషన్ దుకాణాల్లో సరుకులు ఎప్పుడు కావాలంటే అప్పుడే తెచ్చుకోవచ్చన్నారు. 65 ఏళ్ల పైబడిన వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే సరుకులు పంపిణీ చేస్తామన్నారు. కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ మా ఊరు భగ్గేశ్వరమని, నా తండ్రి ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగారని తెలిపారు. మా తాత, నాన్న స్ఫూర్తితో ఊరి అభివృద్ధికి మంత్రి రామానాయుడుతో కలిసి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ప్రధానంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణంతోపాటు తాగునీరు, రోడ్లు, డ్రెయిన్లు వంటి వాటికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్ మాట్లాడుతూ రేషన్ పంపిణీలో వైసిపి ప్రభుత్వంలో కోట్ల రూపాయల అవినీతి అక్రమాలు జరిగాయన్నారు. కార్యక్రమంలో జెడ్‌పి ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ, ఎంపిపి చిట్టూరి కనకలక్ష్మి, జెసి రాహుల్ కుమార్ రెడ్డి, నరసాపురం ఆర్‌డిఒ దాసిరాజు, నాయకులు దొంగ బాబాయ్, కోడి విజయభాస్కర్, పాముల రజిని, బోనం చినబాబు పాల్గొన్నారు.

నూరుశాతం క్షయ నిర్మూలనే లక్ష్యం

జిల్లాలో 52,350 వేల మందికి పరీక్షలు : 1231 మందికి వ్యాధి నిర్ధారణ

జూన్ 2 నుంచి ఇంటెన్సిఫైడ్ టెస్టులకు చర్యలు

జిల్లా క్షయ, లెప్రసీ, ఎయిడ్స్ నియంత్రణాధికారి బి.భాను నాయక్

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో నూరు శాతం క్షయవ్యాధి నిర్మూలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు జిల్లా క్షయ, లేప్రసీ, ఎయిడ్స్ నియంత్రణ అధికారి బి.భాను నాయక్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 52,350 మందికి క్షయ పరీక్షలు నిర్వహించగా 1231 మందికి వ్యాధి నిర్ధారణ అయ్యిందని, వారంతా చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఆరు నెలల క్రితం 1,600 మందికి వ్యాధి తగ్గిందని తెలిపారు. జిల్లాలో క్షయ వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్మూలన, ప్రభుత్వం అందించే సహకారం వంటి విషయాలను ప్రజాశక్తి నిర్వహించిన ముఖాముఖిలో భాను నాయక్ వివరించారు.

ప్రశ్న : క్షయ వ్యాధి లక్షణాలు ఎలా గుర్తించాలి?

రెండు వారాలు దగ్గు, రాత్రి పూట జ్వరం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం, దగ్గేటప్పుడు నోటిలో నుంచి రక్తం పడడం వంటి లక్షణాలు ఉంటే క్షయ వ్యాధి సోకినట్లు నిర్ధారించవచ్చు.

ప్రశ్న : జిల్లాలో ఎంత మందికి పరీక్షలు చేశారు. ఎంతమంది వ్యాధిగ్రస్తులు ఉన్నారు?

ప్రతి లక్ష మందిలో 3,100 మందికి క్షయ పరీక్షలు చేయడం జరుగుతుంది. ఇప్పటివరకూ 52 వేల 350 మందికి పరీక్షలు చేశాం. జిల్లా వ్యాప్తంగా 1231 మంది వ్యాధిగ్రస్తులు ఉన్నారు. వీరంతా ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు.

ప్రశ్న : ఎంతమందికి వ్యాధి తగ్గింది?

గత ఆరు నెలల కాలంలో జిల్లా వ్యాప్తంగా 1600 మందికి క్షయ తగ్గింది. వీరంతా ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారు. 92 శాతం వ్యాధి తగ్గుముఖం పట్టడానికి జిల్లా అధికారి యంత్రాంగంతో పాటు సిబ్బంది ఎంతో కృషిచేశారు. వ్యాధి నిర్ధారణ ముందుగా గుర్తిస్తే మరింత తొందరగా నయం కావడానికి వీలుంటుంది.

ప్రశ్న : ప్రభుత్వ సహకారం ఏ విధంగా ఉంది?

క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోంది. వ్యాధి నిర్ధారణ అయి తగ్గేంత వరకూ ఉచితంగా ప్రభుత్వం చికిత్స అందిస్తోంది. ఆరు నెలల కాలం పాటు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే. వైద్య సదుపాయాలు అందించడంతోపాటు ప్రతినెలా రూ.వెయ్యి చొప్పున పౌష్టికాహారం నిమిత్తం ప్రభుత్వమే అందిస్తుంది.

ప్రశ్న : టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం అమలు ఎలా ఉంది?

ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా అమలు జరుగుతుంది. టిబి వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొని నిక్షయ్ మిత్రగా రిజిస్ట్రేషన్ చేస్తున్నాం. ఇలా రిజిస్ట్రేషన్ చేసిన దాతల నుంచి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం నిమిత్తం రూ.400 నుంచి రూ.600 విలువ గల పౌష్టికాహార సరుకులను అందించేందుకు చర్యలు ఇప్పటికే చేపట్టాం. కలెక్టర్ నాగరాణి నిక్షయ్ మిత్రలో భాగంగా 25 మంది క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకుంటున్నట్లు ఇటీవల ప్రకటించారు. రెండేళ్ల నుంచి తాడేపల్లిగూడేనికి చెందిన శ్రీవఫ్ ఇండస్ట్రీస్ 50 మందిని, వసుధ ఫౌండేషన్ 25 మందిని, వీరవాసరానికి చెందిన ఎన్‌జిఒ 10 మందిని, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఆరుగురుని, అలాగే టిబి ప్రోగ్రాంలో పనిచేస్తున్నవారు ఒక్కొక్కరూ ఇద్దరు చొప్పున 27 మందిని దత్తత తీసుకొని పౌష్టికాహారం నిమిత్తం ఆర్థిక సహకారాన్ని అందించడం జరుగుతోంది. ప్రభుత్వ కార్యాలయాల్లోని అధికారులు, సిబ్బంది, పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు, క్షయ వ్యాధిగ్రస్తులను ఆదుకోవడానికి ముందుకు రావాలని కోరుతున్నాం.

ప్రశ్న : టిబి ముక్త భారత్ క్యాంపియన్ ఎప్పటి నుంచి ప్రారంభిస్తారు?

జిల్లా వ్యాప్తంగా జూన్ 2వ తేదీ నుంచి ఇంటెన్సిఫైడ్ టిబి ముక్తభారత్ క్యాంపెయిన్‌ను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది. దీనిలో ప్రధానంగా 60 ఏళ్ల పైబడిన వారితోపాటు, షుగర్ పేషెంట్లు, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారు, మద్యం సేవించేవారు, పొగ తాగేవారు, గతంలో టిబి బారిన పడినవారు, వారి కుటుంబీలకు ఇంటెన్సి ఫైడ్ స్క్రీనింగ్ టెస్టులు 104 వాహనాల ద్వారా చేసేలా చర్యలు తీసుకున్నాం.

ప్రశ్న : జిల్లాలో గతంతో పోలిస్తే క్షయం వ్యాధి నివారణ ఏవిధంగా ఉంది?

గతేడాది క్షయ నిర్మూలనలో జాతీయ స్థాయిలో జిల్లాకు సిల్వర్ మెడల్ వచ్చింది. అదే స్ఫూర్తితో జిల్లాలో క్షయ నిర్మూలనకు వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగం కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచనలతో సమిష్టిగా పని చేస్తున్నాం. 2020లో ప్రతి లక్ష మందిలో 170 నుంచి 180 మంది వరకూ క్షయ వ్యాధిగ్రస్తులు ఉండేవారు. ప్రస్తుతం కేవలం 134 మంది మాత్రమే ఉంటున్నారు. గతంతో పోలిస్తే క్షయ నివారణ ఎంతో మెరుగుపడింది. రానున్న రోజుల్లో వ్యాధిని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం.

నేటి యువతకు భగత్ సింగ్ స్ఫూర్తి

విగ్రహావిష్కరణలో ఎంఎల్‌సి బి.గోపీమూర్తి

ప్రజాశక్తి - తణుకు

స్వాతంత్ర సమరయోధుడు, యువకిశోరం సర్దార్ భగత్ సింగ్ నేటి యువతకు స్ఫూర్తి అని ఉదయగోదావరి జిల్లాల టీచర్ ఎంఎల్‌సి బి.గోపీమూర్తి కొనియాడారు. ఆదివారం తణుకు మండలం వేల్పూరు గ్రామంలో మినీ బైపాస్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సర్దార్ భగత్ సింగ్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జెండా స్థూపాన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ల చిన వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన సభలో గోపీమూర్తి మాట్లాడుతూ దేశం కోసం దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదులపై పోరాడి ఉరికంభం ఎక్కిన యువ కిశోరం భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడని ఆయన కొనియాడారు. భగత్ సింగ్ కలలు కన్న సార్వభౌమాధికారం, లౌకికతత్వం, సోషల్ కోసం పోరాడుతున్న నేటి తరానికి గొప్ప మార్గదర్శకుడని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కామన మునిస్వామి మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి, పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటాలకు భగత్‌సింగ్ చూపిన పోరాట పటిమతో నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ దేశాన్ని రక్షించుకోవలసిన బాధ్యత మన అందరికీ ఉందని, అందుకు భగత్ సింగ్ త్యాగాన్ని, స్ఫూర్తిని స్మరించుకుని వారి ఆశయ సాధన కోసం పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ విగ్రహం తయారుచేసిన శిల్పి అందే మల్లేష్‌ను గోపీమూర్తి సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసా వెంకటేశ్వరరావు, కర్ణాటపు నరసింహారావు, వనచర్ల ప్రమీల, బళ్ల నాగలక్ష్మి, తిరునాదం వెంకటేశ్వరరావు, సోరపల్లి రామకృష్ణ, తాళ్ల సత్యనారాయణ, విశ్వనాథం సుబ్బారావు, కుడకా వీరభద్రరావు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ సభలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి గోపీమూర్తి

సంక్షేమ బోర్డు ద్వారా అన్ని పథకాలూ పున:ప్రారంభించాలి

ప్రజాశక్తి - తణుకు

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా గతంలోని అన్ని పథకాలూ పున:ప్రారంభించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అమరవీరుల భవనంలో సిఐటియు అనుబంధ ప్లంబర్స్ యూనియన్ సమావేశంలో ప్రతాప్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు కోసం ఎన్నో ఏళ్లుగా సిఐటియు పోరాటం సాగించిందన్నారు. ఈ బోర్డు ద్వారా ప్రమాదబీమా, వివాహ ఆర్థిక సహాయం, శాశ్వత వైకల్యం, కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, పనిముట్లు వంటివి అందేవని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం సంక్షేమ బోర్డు ద్వారా అందుతున్న పథకాలు నిలిపివేసిందన్నారు. గతం నుంచి కార్మికులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి అవకాశాలు రోజురోజుకూ తగ్గిపోతున్నాయని, అందువల్ల ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వలసలు పోతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంటి నిర్మాణ సామగ్రి ధరలు తగ్గిస్తే ప్రజలు ఇంటి నిర్మాణాలు చేపడతారన్నారు. ప్రమాదంలో మరణించిన, పూర్తి వైకల్యం వచ్చినా రూ.10 లక్షలు ఇవ్వాలని, భవన నిర్మాణంలో పని చేస్తున్న వారందరికీ బోర్డు ద్వారా గుర్తింపుకార్డులు అందించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని జులై 9న దేశ వ్యాప్తంగా సమ్మె చేపడుతున్నామని ప్రతాప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కటారి విశ్వనాథరాజు, కార్యదర్శి రేవు రాజేష్‌వర్మ, దానయ్య, శ్రీనివాస్, దుర్గారావు, రమణ, రాజు పాల్గొన్నారు.

రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించండి

డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు

ప్రజాశక్తి - ఉండి

ప్రతిఒక్కరూ వ్యవసాయంలో రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని, సహజ ఎరువులను వాడాలని ఉండి ఎంఎల్‌ఎ, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘు రామకృష్ణంరాజు సూచించారు. ఆదివారం ఉండి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో మండల వ్యవసాయ అధికారి బి.సంధ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని తక్కువ ఖర్చులో అధిక దిగుబడులు పొందే విధంగా సన్నని వరి వంగడాలను రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సహజసిద్ధమైన రీతిలో పండించాలని వారు సూచించారు. గత సీజన్లో కురిసిన వర్షాలకు పంటలు ముంపు బారిన పడకుండా అన్ని నియోజకవర్గాల కంటే ఉండి నియోజకవర్గంలో ఎకరానికి 10 బస్తాల అధిక దిగుబడి పొందడంలో స్థానిక నాయకులు, రైతులు, అధికారుల సహకారం ఎనలేనిది అన్నారు. ప్రభుత్వంపై ఆధారపడకుండా దాతల భాగస్వామ్యంతో, స్థానిక నాయకుల సహకారంతో పంట కాలువలు, మురుగు కాలువల ప్రక్షాళన చేయించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా పంట కాలువల గట్లను, మురుగు కాలువల గట్లను ఆక్రమించినట్లయితే తప్పకుండా ఆక్రమణలు తొలగించి, రైతాంగానికి ఉపయోగపడే విధంగా పనులు చేస్తామన్నారు. వరి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలోనూ సమయానికి ధాన్యం కొనుగోలు నగదు ఖాతాలలో జమ చేసే విధంగా చేయడంలో ప్రభుత్వాలు సఫలీకృతమయ్యాయన్నారు. ఉండి నియోజకవర్గంలోనే కృషి విజ్ఞాన కేంద్రం ఉన్నప్పటికీ రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయ్యారని అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి పొందేందుకు వీలుగా కొత్త వంగడాలను సృష్టించి మన ప్రాంత రైతులను అభ్యుదయ రైతులుగా తయారు చేయాలని వారు కోరారు. రైతులకు వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు అవసరమైన సేవలు అందించాలని, రైతే రాజు అన్న పదానికి న్యాయం చేకూర్చే విధంగా కృషిచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.మల్లికార్జునరావు, కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ పి.వినయ లక్ష్మి, డాక్టర్ బిందు ప్రవీణ, మార్టేరు వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ప్రతాప్, ఆకివీడు ఎడిఇఎఎస్ఎస్.శ్రీనివాస్, ఉండి మండల తహశీల్దార్ కె.నాగార్జున పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

పేరుపాలెం బీచ్‌లో పర్యాటకుల సందడి

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని పేరుపాలెం బీచ్ ఆదివారం పర్యాటకులతో కళకళలాడింది. పర్యాటకులు, ప్రకృతి ప్రేమికులు ప్రత్యేక, ద్విచక్ర వాహనాలలో బీచ్‌కు తరలివచ్చారు. పలువురు సముద్ర కెరటాల్లో స్నానాలు చేశారు. చిన్నారులు ఒడ్డుకు కొట్టుకొస్తున్న కెరటాలతో ఇసుక తెన్నెలపై ఆటలాడుకున్నారు. ఒడ్డున ఉన్న ఆలయాలను దర్శించుకుని సరివే, కొబ్బరి తోటల్లో సహపంక్తి భోజనాలు చేసి సేదతీరారు.

సముద్ర కెరటాల్లో స్నానాలు చేస్తున్న పర్యాటకులు

ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధి

ఉంగుటూరు ఎంఎల్‌ఎ పత్సమట్ల ధర్మరాజు

ప్రజాశక్తి - గణపవరం

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వంతో పాటు ప్రజల సహకారం ఉంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఉంగుటూరు ఎంఎల్‌ఎ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. వెంకట్రాజుపురంలో ప్రజల సహకారంతో నిర్మించిన వాటర్ పౌండేషన్ ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రజలందరూ కలసి పనిచేయటం హర్షించతగ్గ విషయ మని అన్నారు. కుళాయిలు వదలి బిందెలో నీరు నింపి మహిళలకు అంద`జేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మల్లంపల్లి సురేష్, కూటమి నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

వెంకట్రాజుపురంలో వాటర్ పౌండేషన్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ ధర్మరాజు

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - కాళ్ల

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు పెదఅమిరం సర్పంచి డొక్కు సోమేశ్వరరావు ఆదివారం తెలిపారు. పెదఅమిరంలో రతన్‌టాటా విగ్రహం వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని మే 15 నుంచి నిర్వహిస్తున్నామన్నారు. ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవి కాలం పూర్తయ్యే వరకు మజ్జిగ చలివేంద్రాన్ని ప్రతిరోజూ నిర్వహించడం జరుగుతుందన్నారు.

పెదఅమిరంలో నిర్వహిస్తున్న చలివేంద్రం

గ్రంథాలయంలో 'వి లవ్ రీడింగ్'

ప్రజాశక్తి - పెనుమంట్ర

మండలంలోని మార్టేరు శాఖా గ్రంథాలయంలో ఆదివారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా 33వ రోజు వివిధ కార్యక్రమాలు జరిగాయి. గ్రంథాలయ మాస్టర్ పిటి.శివకుమార్ పిల్లల చేత వి లవ్ రీడింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. పిల్లల చేత గ్రంథాలయంలో కథల పుస్తకాలు, ఇంగ్లీష్ బుక్స్ చదివించి, యోగా నేర్పారు. వేసవి విజ్ఞాన శిబిరంలో ఎం.సౌజన్య, డి.హేమ నందిని, ఎం.కలిక్, కె.యశ్విన్, ఎస్.తరుణ్, ఎంకెఎస్.రెడ్డి, కె.శ్రావ్య, ఎస్.జశ్వంతి, మానవతా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

నరసాపురం : ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులను నిర్వహించారు. ఆదివారం విజ్ఞాన తరగతులకు హాజరైన విద్యార్థుల చేత దినపత్రికలు, దేశ నాయకుల జీవిత చరిత్రలు చదివించడం, పుస్తక సమీక్ష, వారు నేర్చుకున్న విషయాల మీద చర్చించారు. ఆనిమి.రాజు రిసోర్స్ పర్సన్గా పాల్గొని పిల్లలకు సింగిరేణి కాలరీస్ అధిరావుల కంపెనీ గురించి జియాలజీ ప్రకారం గనులు, ఆయిల్ ఏవిధంగా ఏర్పడతాయి అనే విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.వెంకటేశ్వరరావు హెచ్ఎం.సత్యనారాయణ, సూర్యం బాబు, విక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రేడ్ఎస్ లైబ్రేరియన్ కెఐఎస్ఎల్.కుమారి పర్యవేక్షించారు.

ఒంటరి మహిళలకు జనసేన చేయూత

ప్రజాశక్తి - ఆచంట

ఒంటరి మహిళలకు వితంతు పెన్షన్ అందించేందుకు కూటమి ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూర్చే విధంగా తమ వంతు కృషి చేస్తానని ఆ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాది బాలాజీ శ్రీనివాస్ అన్నారు. ఆచంట గ్రామ పంచాయతీ పరిధి నటరాజ్ థియేటర్ కాలనీలో నివాసముంటున్న గుంపన సత్యవతి ఒంటరి మహిళ రెండు సంవత్సరాల క్రితం భర్త అనారోగ్యంతో మృతిచెందారు. ఈ నేపథ్యంలో ఆమెకు అనారోగ్యం కూడా తోడవ్వడంతో ఇబ్బందులు పడుతున్న ఆమెకు జనసేన నాయకులు ఆమెకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా జనసేన తరుపున రూ.4 వేల ఆర్థిక సహాయంతో పాటు ఫ్రూట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆచంట టౌన్ ప్రెసిడెంట్ నంబూరి విజయ్, ఆచంట-1 ఎంపిటిసి దాసిరెడ్డి పుణ్యవతి, పోలిశెట్టి మణిబాబు, దూది రేవతి, కడలి శ్రీను, పితాని లక్ష్మణ్, కావరపు రామకృష్ణ, నిమ్మల వీరేంద్ర, వేమన రవి పాల్గొన్నారు.

చౌక డిపో పరిశీలన

ప్రజాశక్తి - ఆకివీడు

చౌక డిపోలకు మళ్లీ పూర్వ వైభవం నెలకొంది. చౌక డిపోల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడంతో షాపులను తహశీల్దార్ నండూరి వెంకటేశ్వరరావు పరిశీలించారు. మండల కేంద్రం ఆకివీడు పట్టణంలోని చౌక డిపోతో మండలంలోని పలు ఇతర ప్రాంతాల రేషన్ దుకాణాలను ఆయన పరిశీలించారు. పంపిణీకి ఏమైనా సమస్యలైనా ఉన్నాయా అని ముందుగానే అడిగి తెలుసుకున్నారు. కార్డు హెచ్చుతగ్గులతో సంబంధం లేకుండా కార్డు గతంలో మాదిరిగానే పంపిణీ చేయవలసిందిగా సూచించారు. ఆర్ఐ ఆంజనేయులు, సిబ్బంది ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - ఉండి



సభ్యత్వం కార్డులను అందజేస్తున్న డిసి వైస్ చైర్మన్

టిడిపి కార్యకర్తలకు సభ్యత్వం కార్డులు పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలని ఉండి డిసి వైస్ చైర్మన్ మంతెన సాయిలచ్చిరాజు అన్నారు. ఆదివారం బూత్ ఇన్చార్జిలకు సభ్యత్వం కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంతెన సాయి లచ్చిరాజు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు స్థానిక ఎంఎల్ఎ, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు ఆదేశాల మేరకు టిడిపి సభ్యత్వ నమోదును ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించామని అన్నారు. దాంతోనే మా పని పూర్తి కాలేదని, సభ్యత్వ నమోదైన ప్రతి కార్యకర్తకు క్యూఆర్ కోడ్తో ఉన్న పివిసి కార్డులు పార్టీ అధిష్టానం నుంచి తమకు అందాయని, వీటిని కార్యకర్తలకు త్వరితగతిన అందజేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జులు గురుగుబిల్లి వెంకట సత్యనారాయణ, మజ్జి కృష్ణప్రసాద్, బూత్ ఇన్చార్జ్ ప్రసాద్ రాజు, గ్రామ తెలుగు యువత అధ్యక్షులు ముదునూరి శ్రీహరి రాజు, బుడితి సురేష్ బాబు ఉన్నారు.

ముత్యాలమ్మ ఆలయం కిటకిట

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని ముత్యాలపల్లి గ్రామంలో వేంచేసియున్న బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం ఆదివారం యాత్రికులతో కిటకిటలాడింది. అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా యాత్రికులు ఆలయానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. యాత్రికులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కానుకలు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో బండి ముత్యాలమ్మ భజన సంఘం సభ్యులు ఆలపించిన గీతాలు యాత్రికులను ఆకట్టుకున్నాయి. ఆలయ కార్య నిర్వహణాధికారి మోక అరుణ్కుమార్, ఛైర్మన్ కడలి మాణిక్యాలరావుల పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు యాత్రికులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాటు చేశారు. ప్రసాద వితరణ తదితర సేవ కార్యక్రమం నిర్వహించారు. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలు చూసేందుకు ప్రజలు తరలివచ్చారు.

వెంకన్న సన్నిధిలో ఛీఫ్ ఇంజనీర్ బాలు నాయక్

ప్రజాశక్తి - కాళ్ల

కాళ్లకూరు గ్రామంలో స్వయంభూ: వెంకటేశ్వరస్వామివారి ఆలయాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛీఫ్ ఇంజనీర్ బాలు నాయక్ ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. స్వామివారి ప్రతిభను అందించి సత్కరించారు. ఆయన వెంట పంచాయతీరాజ్ డిఇలు కె.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ జెఇఎవిఎస్వి రామరాజు, ఎటిఇ వేగేశ్న నరసింహరాజు పాల్గొన్నారు.

ఆకివీడును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుందాం

డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

ప్రజాశక్తి - ఆకివీడు

ఆకివీడును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుందామని, అందుకు అందరూ కలిసి రావాలని స్థానిక ఎంఎల్ఎ, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక మాదివాడ గ్రామదేవతలు గంగానమ్మ, మద్దిరావమల వార్షిక మహోత్సవాలు గ్రామస్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామదేవతలకు ఎంఎల్ఎ పట్టు వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు చుండూరు వెంకటరావు, దేవస్థాన నిర్వహణ కమిటీ ఛైర్మన్ మోటుపల్లి సత్యనారాయణ, సభ్యులు చుండూరి నారాయణరావు, టిడిపి మండల అధ్యక్షులు మోటిపల్లి ప్రసాద్, నగర పంచాయతీ వైస్ ఛైర్పర్సన్ పుప్పాల సత్యనారాయణ, కేశిరెడ్డి మురళీ పాల్గొన్నారు.

రాష్ట్రానికే ఉండి ఆదర్శం : డిప్యూటీ స్పీకర్

ప్రజాశక్తి - భీమవరం

ఉండి అంటే అభివృద్ధి చెందుతున్న రైతు అనే విధంగా నియోజకవర్గం రాష్ట్రానికే ఆదర్శంగా ఉండాలని, ఆ విధంగానే ప్రతి ఒక్కరూ పని చేయాలని డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. పాలకోడేరులో రైతులకు సబ్సిడీ కిసాన్ డ్రోన్స్ పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన డ్రోన్ పరిశీలించి ప్రారంభించారు. జిల్లా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కునాథరాజు మురళీకృష్ణరాజు, జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, సర్పంచి ఇంజేటి మరియమ్మ, కొత్తపల్లి నాగరాజు, వ్యవసాయాధికారి నారాయణరావు పాల్గొన్నారు.

పంట బోదెలో పడి వికలాంగుడు మృతి

ప్రజాశక్తి - నరసాపురం

పంట బోదెలో పడి వికలాంగుడు మృతిచెందిన సంఘటన ఆదివారం చోటు చోసుకుంది. దీనికి సంబంధించిన నరసాపురం రూరల్ ఎస్ఐ టి.వెంకట సురేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మర్రితిప్ప గ్రామానికి చెందిన కైలా శ్రీను(33) మే 31తేదీ శనివారం గ్రామంలోని తన చిన్నమ్మ వాళ్ల ఇంటికి వికలాంగులు వినియోగించే త్రీ వీలర్ వాహనాన్ని వేసుకుని వెళ్లాడు. తిరిగి తమ ఇంటికి బయలు దేరాడు. కానీ ఇంటికి చేరలేదు. రాత్రి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఫోన్ చేసిన స్పందన లేదు. వెతికిన ఆచూకీ చిక్క లేదు. ఉదయం తిరిగి వెతుకుతుండగా గ్రామంలోని కాశ ముత్యాల రావు చెరువు వద్ద పంట బోదెలో మృతదేహం గుర్తించారు. త్రీ వీలర్ బైక్తో పంట బోదెలో పడి చనిపోయారు. మృతదేహాన్ని నరసాపురం ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. దీనిపై మృతుడు శ్రీను తండ్రి పెద్దిరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ టి.పాపారావు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

చౌక డిపోల ద్వారా రేషన్ పంపిణీ ప్రారంభం

గణపవరం : వృద్ధురాలికి రేషన్ అందజేస్తున్న ఎంఎల్ఎ

తణుకులో..



మొగల్తూరులో..

తాడేపల్లిగూడెంలో..

ప్రజాశక్తి - మొగల్తూరు

ప్రజల సౌకర్యం కోసం చౌక డిపోల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. మండల కేంద్రం మొగల్తూరులోని 7వ నెంబర్ చౌక డిపోలో నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం టిడిపి నియోజకవర్గం ఇన్ఛార్జి పొత్తూరి రామరాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. వాటి నివారణ కోసం కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. దీనిలో భాగంగా రేషన్ నిర్వహణ బాధ్యతలను చౌక డిపోల ద్వారా ప్రజలకు నిత్యవసర సరుకులు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రేషన్ పంపిణీ పేరుతో కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేసిందని ఆయన ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నెరవేరుస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.రాజకిషోర్, డిటి సంధ్య, టిడిపి మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, కొల్లాటి గోపి, కత్తిమండ ముత్యాలరావు, కలిదిండి కుమార్బాబు, బొల్లా చంటి, పితాని రాజు, బల్ల శీను, కొల్లాటి భోగరాజు, డొల్ల రత్నంరాజు పాల్గొన్నారు.

గణపవరం : ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులు రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేసే విధానాన్ని ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు గణపవరంలో ప్రారంభించారు. ఉదయం 10 గంటలకే ప్రారంభం కావలసిన రేషన్ షాపులు స్థానిక ఎంఎల్ఎ ధర్మరాజు 12 గంటల వరకు రాకపోవడంతో అధికారులు ఆయన రాకకోసం ఎదురు చూశారు. అనంతరం వచ్చి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఎంపిడిఒ ఆర్.బేబిశ్రీలక్ష్మీ, మండలాధికారులు పాల్గొన్నారు.

కాళ్ల : రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి చౌక దుకాణాల ద్వారా మెరుగైన సేవలతో కూడిన నిత్యాసవర వస్తువులు పంపిణీ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎంపిపి అరేటి వెంకట రత్న ప్రసాద్ అన్నారు. మండలంలోని దొడ్డనపూడి గ్రామంలో నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. పెదఅమిరం, సీసలి గ్రామాల్లో ఉన్న రేషన్ షాప్లను కాళ్ల తహశీల్దార్ జి.సుందర్సింగ్ పరిశీలించారు. ప్రాతళ్లమెరక గ్రామంలో రేషన్ డిస్ట్రిబ్యూషన్ గ్రామ సర్పంచి కంతేటి ఉషా శ్రీనివాస రాజు, ఉప సర్పంచి కంతేటి సుబ్బరాజు, విఆర్ఒ ఎం.ప్రశాంత్ బాబుతో కలిసి ప్రారంభించారు. కోమటి గుంట గ్రామంలో గ్రామ సర్పంచి బోణం భాగ్యశ్రీ శివకుమార్ రేషన్ షాప్ను ప్రారంభోత్సవం చేసి సరుకులు పంపిణీ చేశారు.

ఆచంట : రేషన్ షాపుల ద్వారానే అక్రమాలను అరికట్టవచ్చని ఆచంట నియోజకవర్గం ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఆచంట పంచాయతీ పరిధి కొత్తూరు సెంటర్లో ఏర్పాటుచేసిన రేషన్ షాపును ఎంఎల్ఎ పితాని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వినియోగదారులకు సరుకులను పంపిణీ చేశారు. మండలంలోని ఆచంట, కొడమంచిలి, పెదమల్లం, కోడేరు, కరుగోరుమిల్లి, కందరవల్లి, భీమలాపురం, వల్లూరు, పెనుమంచిలి, ఆచంట వేమవరం, శేషమ్మ చెరువు, అయోధ్య లంక, గ్రామాల్లో కూటమి నాయకులు రేషన్ షాపులను ప్రారంభించి సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చిలుకూరి సీతారామ్, ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, జెడ్పిటిసి సురేష్ బాబు, ఎంపిటిసిలు దాసిరెడ్డి పుణ్యవతి, తమ్మినీడి పృథ్వి కుమార్ పాల్గొన్నారు.

ఉండి : గత ప్రభుత్వం తీసుకువచ్చిన ఎండియు విధానాన్ని రద్దుచేసి కూటమి ప్రభుత్వం చౌక దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని పునరుద్ధరించడంతో ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుంచి మండల వ్యాప్తంగా రేషన్ షాపుల వద్ద సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలో కొంతమంది డీలర్ల స్థానాలు ఖాళీగా ఉండడంతో వారి స్థానాల్లో ఇన్ఛార్జిలను నియమించి పంపిణీ చేశారు. దీంతో ఉదయం 8 గంటలకు ప్రారంభించాల్సిన కార్యక్రమం మధ్యాహ్నం నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో మాదిరిగా చౌక దుకాణాల వద్ద సరుకులు పంపిణీ చేస్తామని చెప్పడంతో బియ్యం, పంచదార మాత్రమే కాకుండా కందిపప్పు మొదలైన సరుకులు ఉంటాయని ఆశపడిన ప్రజలకు ఆశ నిరాసైంది. కేవలం బియ్యం, పంచదార పంపిణీ చేస్తున్నారనే ప్రచారం రావడంతో రేషన్ షాపుల వద్ద తెల్ల రేషన్ కార్డుదారులు అంతంత మాత్రం గానే ఉన్నారు.

తణుకు : ప్రజాపంపిణీ వ్యవస్థను ఒక ఆదాయ వనరుగా మార్చుకొని గత వైసిపి ప్రభుత్వ హయాంలో వేల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని తణుకు ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ విమర్శించారు. ఒక ప్రణాళికాబద్ధంగా రాష్ట్రవ్యాప్తంగా ఎండియు వాహనాలను ప్రవేశపెట్టి వాటి ద్వారా అక్రమ రేషన్ బియ్యాన్ని తరలించే వారని ఆరోపించారు. తణుకు నియోజకవర్గంలోని ప్రజా పంపిణీ వ్యవస్థను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తణుకు మున్సిపల్ కమిషనర్ టి.రామ్కుమార్, తహశీల్దార్ అశోక్వర్మ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నరసాపురం : రాష్ట్రంలోని రేషన్ డిపోలకు పూర్వవైభవం తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీహరిపేట, మండలంలోని తూర్పుతాళ్లు రేషన్ డిపోను టిడిపి ఇన్ఛార్జి పొత్తూరి రామరాజుతో కలిసి ప్రారంభించారు. అనంతరం పేదలకు నిత్యావసరాలందించారు. ఈ కార్యక్రమంలో ఛైర్పర్సన్ బర్రె శ్రీవెంకట రమణ, తహశీల్దార్ ఐవివి సత్యనారాయణ, జక్కంశ్రీమన్నారాయణ, డాక్టర్ రాజ్యలక్ష్మి, కోటిపల్లి వెంకటేశ్వరావు, శశిదేవి, సంకు భాస్కర్, మల్లాడి మూర్తి, అధికారి ఏసు పాల్గొన్నారు.

పెనుమంట్ర : రేషన్ కార్డుదారులకు డీలర్లు మంచి సేవలు అందించి, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని బ్రాహ్మణ చెరువు గ్రామంలో ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకుల పంపిణీ పున్న ప్రారంభ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన స్వయంగా కొందరు లబ్ధిదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేశారు. వృద్ధులు, వికలాంగులు వంటి ప్రత్యేక అవసరాలున్న వారికి ఇంటి వద్దనే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : ఎండియు వాహనాల ద్వారా ప్రజలకు మేలు కలగడం లేదని, వచ్చిన వినతుల మేరకు పాత విధానంలోనే రేషన్ పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మసీదు సెంటర్ 16వ వార్డులో రేషన్ షాపును ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండియు వాహనాల ద్వారా రూ.1,600 కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. గత ప్రభుత్వం ఇంటింటికి రేషన్ పంపిణీ అని చెప్పి వాహనాన్ని ఏదో ఒకచోట ఆపి అందరూ అక్కడికే వెళ్లి తీసుకోవలసి వచ్చేదని, వాహనం ఏ రోజు వస్తుందో తెలియక పనులు మానుకుని ఇళ్ల దగ్గర ఇబ్బంది పడే పరిస్థితికి స్వస్తి పలికి ప్రజలు తమకు కుదిరిన టైంలోనే షాపు వద్దకు వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎంఎల్ఎ తెలిపారు. ప్రజలు మీకు దగ్గరలో ఏ షాపు కుదిరితే ఆ షాప్కి వెళ్లి రేషన్ తీసుకునే సదుపాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రతినెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 4 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు రేషన్ షాపు డీలర్ల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేస్తారని తెలిపారు. అంతేకాకుండా ఆదివారాలు కూడా రేషన్ షాపులు తెరిచే ఉంటాయని ఎంఎల్ఎ తెలిపారు డీలర్లు ప్రజలకు ఏవిధమైన అసౌకర్యం కల్పించకుండా సరుకులు పంపిణీ చేయాలని సూచించారు. ప్రజల వద్ద నుంచి ఏవిధమైన అసౌకర్యానికి గురైనట్లు ఫిర్యాదులు వచ్చినట్లయితే షాపు డీలర్లపై తగిన చర్యలు తీసుకోబడునని ఎంఎల్ఎ హెచ్చరించారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

విజేతగా శ్రీహరిపేట జట్టు

బహుమతి అందిస్తున్న నాయకర్, కొత్తపల్లి

ప్రజాశక్తి - నరసాపురం

చినమామిడిపల్లిలో నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్న పోలిశెట్టి శ్రీనివాస్ జనసేనాని క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. స్థానిక గ్రంధి రామారావు గ్రౌండ్ లో జనసేన సీనియర్ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త పోలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నమెంట్లో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వివిధ గ్రామాల జట్లు పాల్గొన్నాయి. ఆదివారం వేములదివి బి శ్రీహరిపేట జట్లు మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ రసవత్తరంగా సాగింది. తొలుత బ్యాటింగ్ చే సిన వేము లదివి జట్టు 20 ఓవర్లలో 67 పరుగులు చేసి వికెట్లు కోల్పోయింది. తర్వాత బ్యాటింగ్ చేసిన శ్రీహరి పేట జట్టు తొలి ఆరు ఓవర్లలో పరుగుల వర్షం కురిపించింది. ఓపెనర్స్ వికెట్లు కోల్పోయిన శ్రీహరిపేట తర్వాత వచ్చిన బ్యాట్మెన్లు ఒకరి వెనుక ఒకరు బాటపట్టారు. చివరికి శ్రీహరిపేట జట్టు నిర్ణీత లక్ష్యాన్ని తొమ్మిది వికెట్లు కోల్పోయి విజేతగా నిలిచింది. విజేత జట్టుకు రూ.20 వేల నగదుతో పాటు ట్రోఫీని ఎంఎల్ఎ నాయకర్ అందజేశారు. రన్నర్ జట్టు వేములదీవికి కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు రూ.10 వేల నగదుతోపాటు షీల్డ్ అందజేశారు. మూడో స్థానంలో నిలిచిన దిగమర్రు జట్టుకు రూ.5 వేలు, షీల్డ్ అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతీ జట్టుకు పోలిశెట్టి శ్రీనివాస్ క్రికెట్ బ్యాట్ను ఉచితంగా అందజేశారు. విజేతలకు బహుమతి అందించిన ఎంఎల్ఎ నాయకర్ క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు మైల వసంతరావు, కౌన్సిలర్లు పాలూరి బాబ్జీ, కోటిపల్లి సురేష్, జనసేన నాయకులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, వైద్యులు మాదంశెట్టి కోటేశ్వర రావు, శిరిగినీడి రాజ్యలక్ష్మి, పోలిశెట్టి గణేశ్వర రావు పాల్గొన్నారు.

'ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం'

ప్రజాశక్తి - భీమవరం

మాట్లాడుతున్న సర్పంచి శ్రీనివాస్

విస్సాకోడేరు సెయింట్ జాన్స్ వెల్ఫేర్ సొసైటీ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచి బొల్ల శ్రీనివాస్ అన్నారు. విస్సాకోడేరు గ్రామంలో సెయింట్ జాన్స్ హైస్కూల్లో సెయింట్ జాన్స్ వెల్ఫేర్ సొసైటీ సహకారంతో చిన్న రంగని పాలెం ఈశ్వర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ నడింపల్లి పవనవర్మ వైద్య సేవలు అందజేశారు. విస్సాకోడేరు చుట్టుపక్క గ్రామాలకు చెందిన 350 మందికి వివిధ రకాల వైద్య సేవలు అందజేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉచితంగా మందులు, షుగర్ బిపి టెస్టులు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్యం ఎంతో ఖరీదైందని, ఈ నేపథ్యంలో ఉచితంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేయడం అభినందనీయమన్నారు. సెయింట్ జాన్స్ డైరెక్టర్ పిజె.రాజశేఖర్ బాబు, స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ డిఆర్.స్వర్ణలత మాట్లాడుతూ సమాజంలో నిరుపేదలుగా ఉన్నవారికి తమ సంస్థల ద్వారా సేవలు అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి నడిపూడి వెంకట అప్పారావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గుండె నగేష్ బాబు, పెనుమాల రిచ్చి, కాటం సుందర్ శేఖర్, ఈశ్వర హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

'వెన్నుపోటు దినం'ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - ఆచంట

కాళ్ల : పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైసిపి నేతలు

రాష్ట్ర ప్రజలకు సిఎం చంద్రబాబు చేసిన మోసాన్ని నిరసిస్తూ ఈనెల 4న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోడూరు జెడ్పిటిసి గుంటూరు పెద్దరాజు పిలుపునిచ్చారు. వైసిపి మాజీమంత్రి, ఆచంట నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథ రాజు ఆదేశాల మేరకు పోడూరు మండలం తూర్పుపాలెం వైసిపి కార్యాలయంలో వెన్నుపోటు దినం పోస్టర్ను ఆదివారం నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పెద్దరాజు మాట్లాడుతూ ఈనెల 4న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరం కావస్తున్నా.. ప్రజలకు ఇచ్చిన ఏ హామీలు నెరవేర్చకపోవడంతో తీవ్రంగా ఖండిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు 4న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బాదుడే బాదుడు అంటూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన సిఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలపై బాదుడే బాదుడు నినాదంతో రాష్ట్రంలో పరిపాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచినా ఏ ఒక్క హామీ నెరవేర్చకపోగా దళితులు, మైనారిటీలపై పోలీసుల సహాయంతో అక్రమ కేసులు బనాయించి చిత్రహింసలు గురి చేస్తున్నారని ఆరోపించారు. జగన్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఇంటింటికి డోర్ డెలివరీ రేషన్ పథకాన్ని నిలిపివేసి ఇప్పుడు కొత్త రేషన్ షాపులను ఏర్పాటు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. 4న ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా ప్రధాన కార్యదర్శి దంపబోయిన బాబురావు, మండల సర్పంచి, ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్, గూడూరు దేవేంద్రుడు, చిన్నం బాబిరెడ్డి, సర్పంచిలు బోడపాటి బుల్లియ్య, కోట వెంకటేశ్వరరావు, వైసిపి నాయకులు కర్రి వేణుబాబు, పిల్లి రుద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

కాళ్ల : అమలు కాని హామీలు, వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాదికాలం పనితీరుకు నిరసనగా ఈనెల 4న రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినోత్సవం నిర్వహిస్తున్నట్లు వైసిపి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు అన్నారు. పెదఅమిరం వైసిపి జిల్లా కార్యాలయంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నరసాపురం పార్లమెంట్ అబ్జర్వర్ ముదునూరి మురళీ కృష్ణంరాజు, మాజీమంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఎంఎల్సి కౌరు శ్రీనివాస్, గుడాల గోపి, గూడూరి ఉమాబాల, కోడే విజయలక్ష్మి, పెన్మెత్స ప్రసాదరాజు, వేగేశ్న జయరామకృష్ణంరాజు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుమంట్ర, పోడూరు : ఈనెల 4న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరం కావస్తున్నందున ప్రజలకు ఇచ్చిన ఏ హామీలు నెరవేర్చకపోవడంతో తీవ్రంగా ఖండిస్తూ, వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి, ఆచంట మాజీ ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథ రాజు అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని వైసిపి కార్యాలయంలో పార్టీ వర్గాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ పిలుపు మేరకు ప్రజలకు సిఎం చంద్రబాబు చేసిన మోసాన్ని నిరసిస్తూ 4న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈమేరకు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో పోడూరు జెడ్పిటిసి గుంటూరి పెద్దిరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపబోయిన బాబురావు, మండల సర్పంచి ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్, గూడూరు దేవేంద్రుడు, చిన్నం బాబిరెడ్డి పాల్గొన్నారు.

నరసాపురం : ఈనెల 4వ తేదీన తలపెట్టిన 'వెన్నుపోటు దినం' కార్యక్రమం విజయవంతం చేయాలని ఆ పార్టీ శ్రేణులకు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఎ శ్రీముదునూరి ప్రసాదరాజు పిలుపునిచ్చారు. ఆదివారం నరసాపురం నియోజకవర్గ ముఖ్య నేతలతో కలసి వెన్నుపోటు దినం పోస్టర్లను ఆవిష్కరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

IN THE COURT OF THE FIRST ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) TANUKU
I.A.No. 140/2022 in O.S.No. 226/2020
Between:
Kovvuri Anasuya(died) & another ...Petitioner/Plaintiff
And
Kovvuri Susrita Reddy & Other ...Defendants/Respondents
R1: Kovvuri Susrita Reddy,
D/o. Late Hanumantha Reddy, Ganapathiraju Nagar, Bhimavaram-2, W.G.Dt.,
వాది మరియు పిటీషనర్ తరపున వేయించిన ప్రకటన
ఇందు మూలముగా 1వ రెస్పాండెంట్కు పై I.A. No. 140/2022రు L.R. పిటీషనులో కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు నోటీసు పేపరు ప్రకటన ద్వారా ఆర్డరు వేసియున్నారు. కావున ది. 17-06-2025 తేదిన ఉదయం గం. 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, లాయరు గారి ద్వారా గానీ హాజరు అయి అభ్యంతరములు తెలుపు కొనవలెను. లేనియెడల మీ పరోక్షములో పిటీషను విచారణ చేసి తీర్మాణం చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
గుడిమెట్ల వీరారెడ్డి
తణుకు వాది తరపు న్యాయవాది,
ది.01-06-2025 సెల్: 94406 07793

నోటీసు (ప్రకటన)
మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జంగారెడ్డిగూడెం, ప॥గో॥జిల్లా
ఐ.ఏ.నెం: 731/2024
ఓ.యస్.నెం. 91/2024
బిట్వీన్:
వల్లెపు వెంకన్న ...వాది
మరియు
అల్లూరి సత్తిబాబు (అలియాస్) సత్యనారాయణ వగైరాలు మరియు ఇద్దరు ...ప్రతివాదులు
అల్లూరి సత్తిబాబు (అలియాస్) సత్యనారాయణ S/o. (లేటు) రాఘవరావు, D.No: 5-36, ఆంధ్రాబ్యాంక్ దగ్గర, రాఘవరావుగారి వీధి, కన్నాపురం (V), (Post), కన్నాపురం, కొయ్యలగూడెం (మం), ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
2. మాది రాజారావు, S/o. భూమయ్య, తంగెళ్ళగూడెం (V), దిప్పకాయలపాడు (Post), కొయ్యలగూడెం (మం), ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
3. పదిలం సత్తియ్య, S/o. వెంకన్న, గొల్లలవీధి, దిప్పకాయలపాడు (V) (Post), కొయ్యలగూడెం (మం), ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
D-1: అల్లూరి సత్తిబాబు (అలియాస్) సత్యనారాయణ S/o. (లేటు) రాఘవరావు, D.No: 5-36, ఆంధ్రాబ్యాంక్ దగ్గర, రాఘవరావుగారి వీధి, కన్నాపురం (V), కొయ్యలగూడెం (మం), ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
అను వారికి ఇందుమూలముగా మీకు వాది తరపున తెలియచేయునది ఏమనగా పై దావాలోని మీరు ప్రతివాదిగా వున్నారనియు వాది అనగా వల్లెపు వెంకన్న (లేటు) బాబూరావు, కన్నాపురం వారు మీకు (వ్యతిరేకముగా) మరియు ఇద్దరు వ్యక్తులపై అనగా మీతో కలిపి మొత్తం ముగ్గురు ప్రతివాదులపై జంగారెడ్డిగూడెం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పర్మినెంట్ ఇంజక్షన్ దావా ది. 02-07-2024 న వేసి యున్నారు. తదుపరి వాయిదా తేది. 02-07-2025వ తేదీన ఉన్నది. సదరు వాయిదా తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు (న్యాయవాది) గారి ద్వారా హాజరు అయి మీకు గల అభ్యంతరములు తెలియపర్చగలరు. లేని యెడల మీకు పరోక్షమున సదరు దావా పరిష్కరించబడును. అని తెలియజేయడమైనది.
ఏలేటి వెంకటేష్ M.A.B.L., అడ్వకేట్
కొయ్యలగూడెం కొయ్యలగూడెం (పోస్ట్) (మండలం)
తేది:01-06-2025 పిన్ కోడ్: 534312
ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్
సెల్: 96409 99092

దావా సమను
మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No. 109/2023
Between:
1. ముమ్మిడివరపు వెంకట కృష్ణప్రసాద్ ...వాది
మరియు
1.బండి అమ్మాజి, భర్త : లేటు నాగ వెంకట సత్తిబాబు, ఆఫీస్ ఆఫ్ లేబర్ ఆఫీసర్, సర్కిల్-1, సొసైటీ రోడ్, తణుకు, ప.గో.జిల్లా. ...ప్రతివాది
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున, మీరు ది. 19-06-2025 వ తేదీ, ఉ. 10-30 ని॥లకు పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని, హాజరు అయి, మీకు ఆక్షేపణలు ఏమైనా వున్నచో తెలియ పరచుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
దొండపాటి రంగారావు, B.A., B.L..
డి.డి.వి.కృష్ణారావు, B.Com., LL.M..
స్థలం : కొవ్వూరు, అడ్వకేట్స్- కొవ్వూరు.
తేది : 31-05-2025.

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జంగారెడ్డిగూడెం వారి కోర్టులో
F.D.P.I.A.No. 4/2023
in O.S.No. 149/2021
Between:
గోకవరపు నాగేశ్వరరావు ...పిటీషనరు/వాది
Vs
నీలపాల శ్రీనివాసరావు ...రెస్పాండెంట్/ప్రతివాది
రెస్పాండెంట్/ప్రతివాది :
శ్రీ నీలపాల శ్రీనివాసరావు, తండ్రి: సత్యనారాయణ, వయస్సు: 44 సం.లు, డోర్ నెం: 1-137, రామసింగవరం, ద్వారకాతిరుమల మండలం.
పై నంబరు దావాలో రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీకు తెలియచేయునది యేమనగా:
పై నంబరు పిటీషనులో పిటిషనరు/వాది గారు పిటీషనులో పరిహారము నిమిత్తం శ్రీ కోర్టు వారి యెదుట పిటీషను వేసి ఉన్నారు. సదరు పిటీషనులో మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినా మీరు తీసుకోనందున, మీ హాజరు నిమిత్తం ది. 25-06-2025వ సం.రం తేదికి వాయిదా వేసినారు. కనుక ఆరోజు అనగా ది. 25-06-2025వ సం.రం తేదిన ఉదయం గం. 10-30 ని॥లకు పైన తెలిపిన శ్రీకోర్టు వారి యెదుట మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ తరపు సమాధానము దాఖలు చేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానము చేయబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
Sri P.S.R.K. లక్ష్మణరావు, B.A.B.L., అడ్వకేటు,
జంగారెడ్డిగూడెం జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా
ది.01-06-2025 సెల్: 94403 28779

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, ELURU, WEST GODAVIRI DISTRICT
A.A.C.F.No.62/2024
Between:
ARUMILLI CHITS PRIVATE LIMITED., Represented by its Foreman, Arumilli Venkateswara Rao, Tanuku. ...Disputant
And
Jakkamsetti Mavulleswara Rao & Others Tanuku. ...Opponents
Notice to Opponents 1 to 3
1. Jakkamsetti Mavulleswara Rao, S/o. Suryanarayana Murthy, R/o. D.No. 25-13-25, Yaramilli Vari Street, Ward-18, State bank Road, Tanuku, West Godavari District.
2. Jakkamsetti Naga Padma, W/o. Mavulleswara Rao, R/o. D.No. 25-13-25, Yaramilli Vari Street, Ward-18, State bank Road, Tanuku, West Godavari District.
3. Kanikalla Sathish, S/o. Sattitaju, R/o. D.No. 4-73/5, Sriram Nagar, Pydiparru, Tanuku Mandal, West Godavari District.
Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Registrar of Chits ordered notice to all of you and posted the case to 24-06-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits, District Registrar Office, Eluru, on 24-06-2025 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.
(By order of the Honourable Deputy Registrar of Chits at Eluru)
Hearing Date: 24-06-2025
B.H. SUBBARAJU, Advocate
Tanuku Tanuku
Date: 31-05-2025